క్లుప్తంగా

క్రికెట్ టోర్నీ ప్రారంభం


టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి

నారాయణఖేడ్: నాగల్‌గిద్ద మండలం కరస్‌గుత్తి గ్రామంలో యూత్ కాంగ్రెస్ మండలశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నీని ఆదివారం డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో కలిసి ఆయన క్రికెట్ ఆడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గెలుపోటములు సహజమని, క్రీడాస్ఫూర్తితో ఆటలు ఆడాలని సూచించారు. యూత్ కాంగ్రెస్ మండలశాఖ అధ్యక్షుడు సచిన్‌పాటిల్, తాజా మాజీ సర్పంచ్ గుండేరావుపాటిల్, అనిల్‌పాటిల్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీకాంత్, వైస్ చైర్మన్ అంజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ పండరినాథ్‌రావు, నారాయణజాదవ్, శ్రీకాంత్‌స్వామి, శివరాజ్, ఆకాశ్, పవన్, రహీం, రూప్‌సింగ్, లక్ష్మణ్, జైస్వాల్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

జహీరాబాద్ టౌన్: మండలంలోని బూచినెల్లిలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. సంఘ సేవకులు ఎ.శ్రీనివాస్ హైదరాబాద్‌లోని ప్రణాం ఆస్పత్రి యాజమాన్యం గ్రామంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. వైద్యులు డాక్టర్ శ్రీధర్‌రెడ్డి, డాక్టర్ మనోజ్‌కుమార్ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. 250 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆస్పత్రి మేనేజర్ సుభాష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శరణుమేళాకు తరలిన బసవ భక్తులు


ధ్వజారోహణం చేస్తున్న గంగామాతాజీ

జహీరాబాద్ టౌన్: మహాత్మా బసవేశ్వరుడి ఐక్యక్షేత్రం కూడల సంగంలో నిర్వహిస్తున్న 38వ శరణుమేళాకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివెళ్లారు. బసవదళ్ రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ పాటిల్, జహీరాబాద్ లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో జహీరాబాద్ నుంచి భక్తులు వాహనాల్లో కర్ణాటకకు బయలుదేరారు. బసవేశ్వరుడు తపస్సు చేసి శివైక్యమైన కూడల సంగంలో ప్రతి సంవత్సరం శరణుమేళా(ఉత్సవాలు)పెద్ద ఎత్తున నిర్వహిస్తారు. ఈ సందర్భంగా కూడల సంగం పీఠా.దిపతి మహిళా జగద్గురు గంగామాతాజీ మాట్లాడుతూ.. బసవేశ్వరుడు చూపిన మార్గంలో నడాలని కోరారు. కార్యక్రమంలో జహీరా బాద్ ప్రాంతానికి చెందిన శంకర్‌పాటిల్, శరణప్ప పాల్గొన్నారు.

యువతతోనే సమాజం అభివృద్ధి


వేడుకల్లో పాల్గొన్న అధికారులు, విద్యార్థులు

సంగారెడ్డి జోన్: నేటి సమాజ అభివృద్ధి యువతపైనే ఆధారపడి ఉందని జిల్లా యువజన క్రీడల అధికారి కాసింబేగ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని తారా డిగ్రీ కళాశాలలో జాతీయ యువజన దినోత్సవం నిర్వహించారు. స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. యువత వివేకానందుడి ఆశయాలను అనుసరించి ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జగదీశ్వర్, ఎన్‌ఎస్‌ఎస్ అధికారి డాక్టర్ సదయ్యకుమార్, నెహ్రూయువ కేంద్ర ప్రతినిధి సాయిరాం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

వట్‌పల్లి (అందోల్): మండలానికి సంబంధించిన రూ.14.14 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఓ వరంలాంటిదన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమేశ్‌జ్యోషి, యువజన విభాగం అధ్యక్షుడు వెంకట్‌పాటిల్, మాజీ ఎంపీపీ పత్రి విఠల్, ఏఎంపీ డైరెక్టర్ దిగంబర్‌రావు, నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ భవనం పనులు ముమ్మరం

- దశాబ్దకాలం తర్వాత సొంత భవనం నిర్మాణం
- పదేళ్లుగా తాత్కాలిక భవనాల్లోనే..
- నిధుల మంజూరుకు మంత్రి దామోదర కృషి


నిర్మాణ దశలో ఉన్న మున్సిపల్ భవనం

జోగిపేట(అందోల్): జోగిపేట మున్సిపాలిటీ ఏర్పడిన దశాబ్దకాలం తర్వాత మున్సిపల్ సొంత భవనం నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేసింది. 2013లో మేజర్ గ్రామ పంచాయతీగా ఉన్న జోగిపేటను అందోల్ గ్రామ పంచాయతీని కలుపుకొని నగర పంచాయతీగా ఏర్పాటు చేశారు. అప్పట్లో గ్రామ పంచాయతీ భవనంలో చాలా కాలం పాటు కొనసాగినా, అధికారులు, పాలకవర్గ సభ్యులకు అసౌకర్యంగా ఉండడంతో 2016లో పశుసంవర్ధకశాఖకు చెందిన రైతు శిక్షణా భవనంలోకి తాత్కాలికంగా తరలించారు. మొదటి పాలకవర్గం ఎన్నికైన రెండేళ్లకే నూతన భవనం నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. కాంట్రాక్టర్, అధికారులు, పాలకవర్గం నిర్లక్ష్యం కారణంగా కేవలం పిల్లర్ల స్థాయిలోనే పనులు నిలిచిపోయాయి. అప్పటి నుంచి నూతన భవన నిర్మాణం విషయంలో ప్రభుత్వం పట్టించుకోలేదన్న విమర్శలున్నాయి. 2023లో కొత్త ప్రభుత్వం ఏర్పడి అధికారంలోకి వచ్చిన రెండు మాసాల్లోనే వైద్య ఆరోగ్యశాఖా మంత్రి దామోదర రాజనర్సింహ ప్రభుత్వం ద్వారా రూ.6 కోట్లను మంజూరు చేయించి పనులకు శంకుస్థాపన చేశారు. తహసీల్దార్ నివాస గృహంగా ఉన్న స్థలంలోనే ఈ పనులను చేపడుతున్నారు. 48 పిల్లర్లతో రెండంతస్తుల భవన నిర్మాణాన్ని చేపట్టేందుకు ప్రణాళికను ఇంజనీరింగ్ అధికారులు రూపొందించారు. పనులు చురుకుగా సాగుతున్నాయి. నగర పంచాయతీలన్నింటిని గత ప్రభుత్వం మున్సిపాలిటీలుగా మార్చడంతో జోగిపేట–అందోల్ మున్సిపాలిటీగా ఏర్పడింది.

తొమ్మిది మాసాల్లో పూర్తి చేస్తాం

జోగిపేటలో మున్సిపల్ నూతన భవనాన్ని 9 మాసాల్లో పూర్తి చేయిస్తాం. భవన నిర్మాణం పనులపై మంత్రి దామోదర రాజనర్సింహ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ఈ భవనానికి ప్రభుత్వం రూ.6 కోట్లు మంజూరు చేసింది. రెండు ఫ్లోర్ల నిర్మాణం చేపడుతున్నామని, పనులు నాణ్యతతో చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించాం.. అన్ని సౌకర్యాలతో భవన నిర్మాణం చేపడతాం.

– తిరుపతి కుమార్, ఇఇ, పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్

దైవభక్తితో మానసిక ప్రశాంతత

ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి


పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే , నాయకులు

పటాన్‌చెరు: జాతరలు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని భానురులో నిర్వహించిన రేణుకా ఎల్లమ్మతల్లి జాతర, రుద్రారంలో నిర్వహించిన భ్రమరాంబ మల్లికార్జున స్వామి కల్యాణ మహోత్సవ కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మానసిక ప్రశాంతతకు ప్రతి ఒక్కరు దైవభక్తిని పెంపొందించుకోవాలని కోరారు. గత దశాబ్దికాలంలో నియోజకవర్గ వ్యాప్తంగా సొంత నిధులతో రెండు వందలకు పైగా దేవాలయాలు నిర్మించానని తెలిపారు. కార్యక్రమాల్లో కార్పొరేటర్ పుష్ప, బీడీఎల్ సీఐ స్వామిగౌడ్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కార్యకర్తలు, ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

జాతీయ సమైక్యత శిబిరానికి విద్యార్థులు


దీక్షిత


నరేష్

సంగారెడ్డి జోన్: ఎన్‌ఎస్‌ఎస్ జాతీయ సమైక్యత శిబిరానికి తారా డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.ఎస్.ఎస్ రత్నప్రసాద్ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు దీక్షిత, నరేష్‌లు ఎంపిక కావడం కళాశాలకే గర్వకారణమన్నారు. ఈనెల 14 నుంచి 21 వరకు కర్ణాటకలోని గుల్బర్గా యూనివర్సిటీ కలబురిగిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏడు రోజుల పాటు సాగే శిబిరంలో తెలంగాణ సంస్కృతీ సాహిత్యాలు, తబలా, డప్పు వంటి వాయిద్యాలను ప్రదర్శించి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ అవకాశాన్ని కల్పించిన ఉస్మానియా విశ్వవిద్యాలయ ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ విద్యాసాగర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్, ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్


మహిళలకు సర్టిఫికెట్లు అందజేసిన కార్పొరేటర్

పటాన్‌చెరు టౌన్: మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఉద్దేశంతో ఎంకేవై ఫౌండేషన్ కుట్టుమిషన్ శిక్షణ ఇస్తున్నట్లు కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్ తెలిపారు. ఆదివారం శిక్షణ పూర్తి చేసుకున్న 120 మంది మహిళలకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న 120 మంది మహిళలకు తన సొంత నిధులతో ఎంకేవై ఫౌండేషన్ ద్వారా కుట్టుమిషన్లు త్వరలోనే అందజేస్తామని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కుట్టుమిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం


కప్‌ను అందజేస్తున్న ఎస్‌ఐ, నిర్వాహకులు

ఝరాసంగం(జహీరాబాద్): క్రీడల్లో గెలుపోటములు సహజమని ఎస్‌ఐ నరేష్ అన్నారు. వారం రోజులుగా ఝరాసంగంలో కొనసాగుతున్న హన్మన్న పాటిల్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. ఫైనల్‌లో ఝరాసంగం, వికారాబాద్ జిల్లాలోని పట్లూర్ జట్టులు హోరాహోరీగా తలపడ్డాయి. పట్లూర్ జట్టు విన్నర్‌గా, ఝరాసంగం రన్నర్‌గా నిలిచాయి. విన్నర్ జట్టుకు కప్‌తో పాటు రూ.50వేలు, రన్నర్ జట్టుకు కప్‌తో పాటు రూ.26వేలు నగదును అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఈశ్వర్ పాటిల్, విజయ్‌కుమార్ పాటిల్, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశం, మేనేజ్‌మెంట్ జావిద్, ఇసాం, సద్దాం పాల్గొన్నారు.

కులగణన ప్రకారం మాలలే అధికం

మాల మహానాడు జిల్లా కోర్ కమిటీ గౌరవ అధ్యక్షుడు అనంతయ్య


కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

జోగిపేట (అందోల్): సుప్రీంకోర్టు తీర్పు రాష్ట్రాలకు మాత్రమే వర్గీకరణ చేసుకోవచ్చని సూచించిందని మాలమహానాడు జిల్లా కోర్ కమిటీ గౌరవ అధ్యక్షుడు అనంతయ్య అన్నారు. ఆదివారం మండలంలోని హౌసింగ్ బోర్డులో మాలమహానాడు నియోజకవర్గ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అనంతయ్య మాట్లాడుతూ.. కులగణన ప్రకారంగా మాలలే అధికంగా ఉంటారని చెప్పారు. వర్గీకరణ చేయాలనుకుంటే ఆర్టికల్ 341 ప్రకారం రాజ్యాంగాన్ని అనుసరించి పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొంది చట్టం చేస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మల్లేశం మాట్లాడుతూ.. మాలల ఐక్యత కోసం అందరూ కృషి చేయాలన్నారు. ఎస్సీ వర్గీకరణను అడ్డుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పెండ గోపాల్, అందోల్ మండల అధ్యక్షుడు బహుజన ప్రసాద్, జిల్లా జాయింట్ సెక్రటరీ యాదయ్య, సంగారెడ్డి జిల్లా మాజీ వైస్ ఎంపీపీ సంగారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎల్లమ్మతల్లి జాతర


పూజల్లో పాల్గొన్న శ్రీనివాస్‌గౌడ్, నీలంమధు

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు మండలం, భానూర్ గ్రామంలో ఆదివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రేణుకఎల్లమ్మ జాతరలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి శ్రీనివాస్‌గౌడ్, నీలం మధు ఎల్లమ్మతల్లికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఫలహారం బండి ఊరేగింపును కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అమ్మవారు ప్రజలందరిని సుఖసంతోషాలతో చూడాలని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుధాకర్ గౌడ్, శ్రీశైలం, పాటి గోపాల్‌యాదవ్, శివనందం, నారాయణ రెడ్డి, ముత్తంగి అశోక్, బంటు రాములు, జాతర నిర్వాహకులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

జోగిపేట(అందోల్): అందోల్ ఉన్నత పాఠశాలలో సరస్వతీ దేవి విగ్రహం ఏర్పాటు చేయాలని 2002–03 పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. గత ఉపాధ్యాయులను ఆహ్వానించి శాలువా, పూలదండలతో సన్మానించారు. ఈ సందర్భంగా అప్పటి అనుభవాలు గుర్తు చేసుకొని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ హెడ్ మాస్టర్ చంద్రశేఖర్, రిటైర్డ్ ఉపాధ్యాయులు పాపయ్య, మచ్చేందర్ లక్ష్మణ్, హరికృష్ణ, సూర్యప్రకాష్, ఆర్గనైజర్లు రవీందర్, శ్రీనివాస్, కృష్ణ, సత్యనారాయణ పాల్గొన్నారు.

పీజేఆర్‌కు నివాళి

పటాన్‌చెరు టౌన్: కార్మిక సంఘ నాయకుడిగా కార్మికుల పక్షాన నిరంతరం పోరాడిన వ్యక్తి పీజేఆర్ అని కాంగ్రెస్ నేత నీలం మధు అన్నారు. ఆదివారం పీజేఆర్ జయంతి సందర్భంగా చిట్కుల్‌లోని జీటీఎన్ పరిశ్రమ సమీపంలో పీజేఆర్ విగ్రహానికి పరిశ్రమ కార్మికులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ శాసనసభ్యుడిగా, సీఎల్పీ నాయకుడిగా పార్టీ ఎదుగుదలకు ఎంతో కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో జీటీఎన్ పరిశ్రమ కార్మిక సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు


బహుమతులను అందజేస్తున్న నిర్వాహకులు

జోగిపేట(అందోల్): రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ శివాజీ అందోల్‌శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సంక్రాంతి పండుగ, స్వామివివేకానంద జయంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన వారికి జిల్లా ఉమ్మడి జిల్లా విభాగ్ సహ సంపర్క్ ప్రముఖ్, ప్రముఖన్యాయవాది అంబరీష్, నిర్వాహకులు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్‌ఎస్‌ఎస్ ప్రముఖ్‌లు నరసింహులు, సుబ్రహ్మణ్యం, బసవరాజు, ఆలయ పూజారి రాజశేఖర్‌శర్మ పాల్గొన్నారు.

దీపోత్సవ కాంతులు

సదాశివపేట (సంగారెడ్డి): అయ్యప్ప మందిరంలో మకర సంక్రాంతి సందర్భంగా ఆదివారం పట్టణంలోని సంగమేశ్వర మందిరం నుంచి ప్రధాన రహదారుల గుండా మహిళలు సామూహికంగా దీపోత్సవం అయ్యప్ప నామస్మరణతో మందిరం వరకు నిర్వహించారు. గురుస్వాములు గోసెశంకర్, సుధాకర్‌గౌడ్, మోహన్‌రావు, శంకర్‌రావుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి.. దీపాలు వెలిగించి దీపోత్సవ ఊరేగింపును ప్రారంభించారు.

మానవజన్మ ఎంతో ఉన్నతమైంది..


కార్యక్రమంలో మాట్లాడుతున్న వినోద్‌కుమార్

జహీరాబాద్: జీవులన్నింటిలోనూ మానవజన్మ ఉన్నతమైందని హరేకృష్ణ మూవ్‌మెంట్ బాధ్యులు వినోద్‌ప్రభు అన్నారు. ఆదివారం పట్టణంలోని శ్రీకైలాసగిరి శివాలయంలో 137వ నగర సంకీర్తన కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి జీవిలోనూ సృష్టి అంతటా వ్యాపించి ఉండే పరమాత్మతత్వం తెలుసుకోవడానికి హరేకృష్ణ మంత్రం మూలమని వ్యాఖ్యానించారు. వ్యక్తిగత గుర్తింపులు, రూపాలను అధిగమించే సర్వవ్యాప్త చైతన్యమని, తద్వారా భగవంతుని కృపను పొందవచ్చని చెప్పారు. అంతకు ముందు భక్తులు శ్రీకృష్ణుడిని కీర్తిస్తూ రాంనగర్, బాగారెడ్డి కాలనీల మీదుగా భజనలు చేస్తూ నగరసంకీర్తన కార్యక్రమం నిర్వహించారు.

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీ, తదితరులు

నారాయణఖేడ్: బ్రహ్మకుమారీస్ ఓం శాంతి ట్రస్ట్‌కు సంబంధించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రస్టు మానవుల్లో జీవిత విలువలను పెంచడంతో పాటు వ్యక్తులను సన్మార్గంలో నడిపించడానికి కృషి చేస్తోందని కొనియాడారు. శాంతి ఎక్కడుంటే అక్కడ ప్రశాంతత ఉంటుందన్నారు. పీసీసీ సభ్యులు శంకరయ్యస్వామి, ట్రస్టు స్థానిక బాధ్యురాలు లక్ష్మీబహెన్, నాయకులు మల్లికార్జున్, సంగమేశ్వర్, రాజశేఖర్, సర్దార్‌నాయక్ పాల్గొన్నారు.

వట్‌పల్లిలో 108 సేవలు ప్రారంభం


వాహనాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

వట్‌పల్లి(అందోల్): వట్‌పల్లికి మంజూరైన 108 అంబులెన్స్ వాహనాన్ని ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమేశ్‌జ్యోషి మండల నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వట్‌పల్లిలో అంబులెన్స్ లేక ప్రజలు అవస్థలు ఎదుర్కొన్నారు. గర్భిణులు, బాలింతలు.. ప్రమాదానికి గురైన వారు ఆస్పత్రికి వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడేవారన్నారు. ఈ విషయమై ఎన్నికల సమయంలో దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకువెళ్లగా ఇచ్చిన హామీ మేరకు అంబులెన్స్‌ను మంజూరు చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్‌పాటిల్, ఏఎంసీ డైరెక్టర్ దిగంబర్‌రావు, మాజీ సర్పంచ్ సంగారెడ్డి, అశోక్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ విఠల్, నాయకులు కచూర్‌రావు, పెద్దన్న, ప్రవీణ్, సుధాకర్ పాల్గొన్నారు.

వివేకానందుడు యువతకు ఆదర్శం

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు ప్రజలు, ఆయా పార్టీల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలుచోట్ల యువత పండ్లు, రక్తదానం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. స్వామి వివేకానందుడు ప్రపంచ దేశాలు గుర్తింపు పొందిన బహుముఖ ప్రజ్ఞాశాలిగా కీర్తి పొందారని కొనియాడారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని ఆయన చెప్పిన మాటలు అక్షరాల సత్యమన్నారు.


పటాన్‌చెరు: వివేకానందుడికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, నేతలు


నారాయణఖేడ్: రక్తదానం చేస్తున్న దాతలు


హత్నూర మండలం సిరిపురం పాఠశాలలో..


మునిపల్లి(అందోల్): మల్లికార్జునపల్లిలో..


న్యాల్‌కల్: వివేకానంద జయంతి ఉత్సవాల్లో..


జహీరాబాద్‌టౌన్: నివాళులర్పిస్తున్న తపస్ నేతలు


జిన్నారం మండల కేంద్రంలో..